# జీవన న్యాయం

పిచ్చుకలు చేస్తున్న శబ్దం చెవులకు సోకి కళ్ళు విప్పాడు ధనుంజయరావు. తెలతెలవారుతున్న గుర్తుగా నెమ్మది నెమ్మదిగా వెలుగు రేఖలు లోపలికి చొచ్చుకువస్తున్నాయి.

లేవాలనిపించలేదాయనకి. వళ్ళంతా వచ్చిగా వుండి, తెల్లవార్లూ దగ్గుతో కంటిమీద నిద్ర లేదు. కోడికూసేఝామున కొంచెం మాగన్ను పట్టింది. అందులోనూ వయసు పైబడుతున్నది కదా!

"ఛీ! వెధవ పిచ్చుకల రొద ఒకటి. పడుకోనీయవు కాసేపైనా!" విసుక్కుంటూ చేతులు విసిరాడు పైకి వాటిని తోలాలని. వెళ్ళిపోయి మళ్ళీ వచ్చాయి.

లోపల పంకజమ్మ లేచినగుర్తుగా అలికిడి వినిపిస్తున్నది. ఆమె పాలవ్యాపారం చేస్తోంది. అప్పుడే లేచినా ఆయన్ని పట్టించుకునే తీరిక వుండదామెకి. బలవంతంగా కళ్ళు మూసుకున్నాడాయన. కాని లాభంలేకపోయింది. కళ్ళు తెరచి విసుగ్గా చూశాడు పిచ్చుకలవైపు.

చూరులో పెట్టిన గూటిలోంచి రివ్వున ఒకదానివెనక ఒకటి ఎగిరిపోయాయి రెండు. ఒకటి ఆడది రెండవది మగది. గూట్లోనుండి తొంగిచూస్తున్నాయి మరో రెండు తలలు బైటికిపెట్టి పిల్లలు. యింకా రెక్కలు సరిగా రాలేదు. లేచి చుట్ట వెలిగించుకున్నాడాయన.

బయటినుంచి ఎగిరివచ్చింది ఆడపిచ్చుక. నోటితో తను తెచ్చిన మేత పిల్లదానినోట్లో పెట్టింది. మగ పిచ్చుక రావటం చూసి ఎగిరి ప్రక్కనున్న దూలంమీద కూర్చున్నది. మరో పిల్లపిచ్చుక నోట్లో తను తెచ్చిన మేత పెట్టింది తండ్రి పిచ్చుక. క్షణమాగి రెండూ రివ్వున ఎగిరిపోయాయి. పిల్లలు మేతతిని కేరింతలు కొడుంటే.

అయిదేసి నిమిషాలకొకసారి అవి అలా రావటం పిల్లలకి మేత తినిపించటం చూస్తూ చాలాసేపు కూర్చున్నాడాయన.

అకస్మాత్తుగా గుర్తొచ్చింది జేబు ఖాళీగా వుందని. వెంటనే ముఖంలో విసుగులు, అసహనంతొంగిచూశాయి. లోపల పంకజమ్మ ఎవరినో తిడుతున్నట్లు ఆమె గొంతు తారస్థాయిలో వినిపిస్తోంది. ఆయనకా ధోరణి క్రొత్తకాదు. అప్పుడప్పుడూ తనమీదకూడా చూపిస్తుంది. వెంటనే కొడుకుమీద కోపం ముంచుకొచ్చింది.

డబ్బు పంపమని వారంరోజులయింది. యింతవరకూ కార్డా జవాబూ లేదు! వాడూ యిదివరకులాకాదు.

"ఛీ! ఛీ! ఏంపిల్లలు! కనిపెంచిన వాళ్ళని తేలిగ్గా మర్చిపోయి పెళ్ళాం కొంగుపట్టుకుని, వాళ్ళాడించినట్లు ఆడతారు. బొత్తిగా యీకాలం వాళ్ళు కృతఘ్నులు! స్వార్థపరులు!"

కాలకృత్యాలు తీర్చుకుని తీరిగ్గా పడక్కుర్చీలో విశ్రమిస్తూ పోస్టుమాన్ కోసం ఎదురుచూడసాగాడాయన. సైకిలుబెల్ వినిపించింది.

ఆత్రుతగా లేచిచూశాడు కాని పోస్టుమాన్ ఆగలేదు. పుస్సురని వెనక్కివాలాడు. 'యివాళా మనియార్డరు రాలేదు!' మనసు వుడికిపోయింది ఎక్కడో వున్న కొడుకుని తలచుకుని.

* * *

"పద్మా" చేతిమీదవున్న కోటు సోఫామీద వేసి పిలిచాడు వాసుదేవరావు. అక్కడే ఆడుకుంటున్న బాబిగాడ్ని చూస్తూ, "వాడేయ్ బాబీ అమ్మేదిరా!" అన్నాడు మళ్ళీ, బూట్లు విప్పుతూ.

చేతిలో కాఫీ కప్పుతో వచ్చింది పద్మ. చిరునవ్వుతో భార్యను చూస్తూ "థాంక్స్" అన్నాడు వాసు.

"ఎందుకో?" వోరగా చూస్తూ కోటు స్టాండుమీద వేసి ఫాన్ స్విచ్ ఆన్ చేసి నచ్చిందామె.

"ఎందుకేమిటి? రాగానే కాఫీ కప్పుతో ఎదురు వచ్చినందుకు"

"అక్కడికి మీరింతవరకూ కాఫీయే త్రాగనట్లు" మూతి బిగించిందామె. నాలుగేళ్ళ బాబిగాడు చెడిపోయిన కారును రిపేరు చేస్తున్నాడు.

"అఫ్‌కోర్స్. వో డజనుసార్లయినా త్రాగివుంటాననుకో. నీ చేతికాఫీ తాగితేనే కానీ, తాగినట్లుండదెనాకు" కళ్ళు చికిలిస్తూ చిలిపిగా అన్నాడతను.

"ఓహో" నవ్వేసిందామె "అవునూ, మీకేదో లెటరొచ్చింది"

లేచివెళ్ళింది. తను చేస్తున్న పనిలో

---

**ఎంత చేసినా, పిల్లలు తమకింకా తక్కువే చేశారని అంగలార్చే యీ**

**పెద్దలు... పిల్లలకి తామేం చేశారని వొక్కసారైనా వెనక్కి తిరిగి చూసుకోరేం? హక్కులు గుర్తున్నప్పుడు బాధ్యతలను విస్మరిస్తారేం?**

**ఎదిగిన పిల్లలు తమకి న్యాయం చేయలేదని వాపోయేముందు·**




పరిసరాలు మర్చి లీనమైపోయిన బాబిని చూస్తూ. "ఏవీ పుష్పా రాలేదా ఇంకా" కప్పు ఖాళీచేసి టేబిల్ మీద వుంచుతూ అడిగాడతను.

"ఇంకా లేదు ఇదుగో కవరు" పద్మ ఇచ్చిన కవరందుకుని చూశాడు 'నాన్న దగ్గర నుంచి' గొణిగినట్లన్నాడు.

కవరు చింపి చదువుతూనే అతని నొసలు ముడిపడింది. ముఖం ఎర్రగా కందింది. దవడ కండరాలు బిగుసుకున్నాయి.

"డాడీ" కాన్వెంటుకి వెళ్ళిన పిల్లలు వచ్చారు కేరింతలు కొడ్తూ. వాళ్ళ రాకనుగూడా గమనించనట్లు బూట్లు తొడుక్కొని బయటికి నడిచాడు అసహనంగా.

"అరె! అలా వెళ్ళిపోతున్నారేమిటి!" పద్మ ఆశ్చర్యంగా అనటం విననేలేదు. చకచకా అడుగులు వేసుకుంటూ సాగిపోయాడు. పిల్లలూ, పద్మా చూస్తుండగానే స్కూటర్ రివ్వున గేటుదాటింది.

* * *

అయిదు నిమిషాల్లో పార్కులో జనం లేని చోట కూర్చున్నాడతను.

అతని మనఃస్థితిని తెలియచేస్తూ చేతిలో కాగితం రూపురేఖలు పోగొట్టుకుని వుండలా మారింది. దూరంగా.... పిల్లల అల్లరీ, యువ

## పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపువిధి, మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోజనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్టమైన రాళ్లు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

**Shree Jagdamba Bhawan**
**(A.M.) Sonepat-131 001.**





నరముల బలహీనత, ధాతుదౌర్బల్యము, వీర్య నష్టము, సుఖరోగములకు జీవితమునకు ఉత్తమ చికిత్స, సుఖవ్యాధులు, చర్మవ్యాధులు మొదలగు దీర్ఘ వ్యాధులకు సంప్రదించండి.

అనుభవముగల ఆయుర్వేద వైద్యులు

**Dr. B. H. HANUMANTHA RAO**
(Govt. Regd.)

ప్రతినెలా ఖమ్మం హోటల్ మయూరి (శేష్‌మహల్ లాడ్జి)లో 23, 24, 25 తేదీలలోనూ నెల్లూరు అజంతా లాడ్జి ట్రంకురోడ్‌లో 3,4,5,6 తేదీలలో క్యాంపు కలదు. సంప్రదించండి.

**ఆశా క్లినిక్**

విజయాటాకీసువద్ద విజయవాడ-2.



### తెల్ల వెంట్రుకలు

కె అవసరంలేదు. మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్లవెంట్రుకలు మామూలు నలుపులోనికి మారి స్థిరంగా వుంటాయి. మెదడును చల్లపరచి, జ్ఞాపకశక్తిని వృద్ధి చేస్తుంది మెదడుతో పనిచేసేవారికి వరప్రసాదిని. పూర్తి కోర్సు చికిత్సకు ధర రు. 30/. పోస్టేజి. ప్యాకింగ్ అదనం.

### తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించిన మొదటనే మచ్చల రంగులో మార్పు కన్పిస్తుంది. మా చికిత్సను పొంది అది ఎలా పనిచేస్తుందో ప్రయత్నించండి. పూర్తి జబ్బు పూర్తి వివరాలు వ్రాసి ఉచితమందు ప్యాకెట్ పొందండి.

SHYAM AYURVED BHAVAN
P.O. KATRI SARAI (GAYA)


జంటల నవ్వులూ, జోకులూ, వేరుశనగకాయలూ, పూలూ అమ్మేవారి కేకలూ ఏమీ వినపడటంలేదతనికి. చేతిలో కవర్ని మరింతగా నలిపి దూరంగా విసిరేశాడు. కానీ అందులో వాక్యాలు మాత్రం కళ్ళ ముందు కదులుతూనే వున్నాయి.

"నీకు వాళ్ళ గండలు పంపమని వ్రాసి పదిరోజులైంది. నిన్ను కని పెంచిన తండ్రికి, నిన్నింతవాడ్ని చేసినందుకు కృతజ్ఞతగానైనా ఆరోగ్యం పాడై, చేతిలో కానీలేక నోరుతెరిచి అడిగితే యివ్వాలనికూడా తెలియని నిన్నేమనాలి?

నిన్ను కన్న తండ్రిగా నిన్నడిగి, నీ దగ్గర తీసుకునే హక్కు నాకుంది. నిన్ను కన్నాను గనక నన్ను చూసే బాధ్యత నీకుందని గుర్తుచేస్తున్నాను...."

"హక్కు!.... బాధ్యత!" కసిగా అనుకున్నాడు వాసుదేవరావు.

"నీకెంతసేపూ నీ పెళ్ళాం. పెళ్ళాం తరఫు వాళ్ళే తప్ప కన్నవాడ్ని గురించిన ఆలనా, పాలనా నీకక్కరలేదన్నమాటేగా! నేనిక్కడ సరైన తిండీలేక, వైద్యంలేక, యాతన పడుతుంటే, నువ్వక్కడ నిమ్మకు నీరెత్తినట్లు, నిర్లక్ష్యంగా వున్నావంటే, నీలాంటి కృతఘ్నుడింకొకడుండడు..."

"కృతఘ్నుడా ఎవరు!" గుప్పిటలో పచ్చగడ్డి విసురుగా లాగాడు. అతని ముఖం జేవురించి కను లెర్రబారాయి.

"అడ్డాలనాడు బిడ్డలేకానీ, గడ్డాలొచ్చాక బిడ్డలవుతారా! అన్న సామెత నీ లాంటివాళ్ళను బట్టే పుట్టి వుంటుందనిపిస్తున్నది...." యిలా సాగిపోయింది నిష్ఠూరాల్తో వుత్తరమంతా.

"పదిరోజుల క్రిందట తండ్రి కాళ్ళవందలు పంపమని వ్రాసిన వుత్తరం అందింది. పిల్లలకి పుస్తకాలూ, యూనిఫారమ్ డ్రెస్సులూ... చేతిలో డబ్బంతా అయిపోయిందప్పటికే.

అయినా యీ వుత్తరాలు కొత్త కాదు రెండుమూడు నెలలకోసారి మనిషో, వుత్తరమో చెల్లిగామో, డబ్బు కావాలి అంటూ రావటం, తను పంపటం జరుగుతూ వుంటుంది.

ఎంత చేసినా, పిల్లలు తమకింకా తక్కువే చేశారని అంగలార్చే యీ పెద్దలు... పిల్లలకి తామేం చేశారని వొక్కసారైనా వెనక్కి తిరిగి చూసుకోరేం! హక్కులు గుర్తున్నప్పుడు బాధ్యతలను విస్మరిస్తారేం? ఎదిగిన పిల్లలు తమకు న్యాయం చేయలేదని వాపోయేముందు



### అదృష్టం

నర్స్ లూసీతో అప్పారావు ఇలా అన్నాడు.

"సిస్టర్! మీ వార్డులో చేరి, మీచేత సపర్యలు పొందుతూ వుండాలనిపిస్తోంది. అంతకన్నా అదృష్టం వుందనుకోను".

"మీ కోరిక తీరాలంటే అదృష్టం చాలదు; అద్భుతం జరగాలి. నేను పురుళ్ళ వార్డులో నర్సుని" అంది లూసీ.

—ఎ. రజనీశకుంతల (హైద్రాబాద్)

తాము ఆ పిల్లలను కన్నందుకు ఎంతవరకూ న్యాయం చెయ్యగలిగామని ఆలోచిస్తే యీ సామెతలూ, కృతఘ్నతలూ, నిష్ఠూరాలూ అవసరంలేదేమో!

ఆయనంత తేలిగ్గా తను మర్చిపోగలడా.... ఊహూ ఎన్నటికీ మరపురాదు ...

వాసు తండ్రి ధనుంజయరావు చదివి వుద్యోగం చెయ్యవలసిన అవసరం లేకపోవటంతో, హైస్కూలు చదువుతోటే ముగించి తనకున్న పాతికెకరాల మాగాణి వ్యవసాయం చేసే పేరిట పల్లెటూరు వదిలిపోలేదు. యిద్దరు బిడ్డల్ని కని భార్య కాలం చేసింది.

యింట్లో తనవూ, పిల్లల్నీ కనిపెట్టుకునే ఆడదిక్కు లేదని బంధువులంతా వత్తిడిచేయడంతో సీతమ్మను వివాహం చేసుకున్నాడు. మళ్ళీ. ఆమె భర్తే దైవమని, వంటిల్లే లోకమని నమ్మిన యిల్లాలు. వంటిల్లూ, పెద్దనా పూజా తప్ప యింకో లోకమనేదేలేదనుకునేది. వాసు పుట్టాక బాగా జబ్బు చేసింది. అందులోనే వినికిడి శక్తిని కోల్పోయింది ధనుంజయరావుకి మొదటి భార్య పిల్లల్తోనే ముద్దుముచ్చటా తీరిపోయి. ఒకరకమైన విరక్తీ, నిర్లక్ష్యమూ కలిగాయేమో వాసుని తనెప్పుడూ దగ్గరికి తీయలేదు. తీసే తీరికా ఆయనకి లేదు. తండ్రి పేరు చెప్తే సింహస్వప్నమే వాసుకి. అతనికి ఆరేళ్ళ వయసు అయినా రాకుండానే మేనమామల దగ్గర వదిలేశాడు చదువు నెపంతో. సీతమ్మ అన్నగార్లిద్దరూ గవర్నమెంటుద్యో



## విచారం

గాత్రి నలుగురు చుట్టాలొచ్చారు దయానందం ఇంటికి. దయానందం భార్య దమయంతి ఏడుపుముఖం పెట్టేసింది.

"చుట్టాలొస్తే అలా డీలాపడిపోయావేమిటోయ్ ?" అడిగాడు దయానందం

"ఈ చుట్టాలొస్తే రేపట్నుంచీ పనిమనుషులిద్దరూ మానేస్తారు" విచారంగా అంది దమయంతి.

- బి ఎ. రాజు (ఆమదాలవలస)

గాలు చేస్తున్నారు. ఒకరు తహసీల్దారుగానూ. మరొకరు హెడ్మాస్టరుగానూ.

సీతమ్మ కూడా. "మామయ్యల దగ్గరుండి బాగా చదువుకొని పెద్ద ఆఫీసరువవ్వాలిరా" అని కొడుకుని పంపింది.

వాసుని పంపాడేకానీ, అతనికయ్యే ఖర్చులు మాత్రం ఏ రూపంగానూ వాళ్ళకు ముట్టచెప్పేవాడు కాదు అతని తండ్రి పెద్ద లోగిలీ, పాతికెకరాల భూమిగల కామందు కొడుకైన వాసు, ఆ యింట్లో పనివాడుగా పెరిగాడంటే కారణం తండ్రి నిర్లక్ష్యమూ, తల్లి అమాయకత్వమూననే చెప్పుకోవాలి.

మేనమామగారింట చేరిన వాసు అప్పటి వాళ్ళ జీతం బత్తెంలేని నౌకరుగానే వ్యవహరించాడు. వయసు పెరిగే కొద్ది పనులూ పెరిగాయి పెద్దా చిన్నా అందరూ అదిమాయించేవారే. తండ్రి ఎప్పుడూ చూడటానికైనా వచ్చేవాడు కాదు పొరపాటుగానైనా.

సెలవులకి పాలేర్ని పంపేసి సీతమ్మ యింటికెప్పుడూ వీళ్ళింటికి రాకూడదనుకుంటూ మహదానందంగా బయల్దేరేవాడు వాసుదేవరావు

"అమ్మా నేనిక్కడే వుంటానని చెప్పమ్మా వాళ్ళతో. నాకక్కడేం బాగాలేదు" అని చెప్పాలనుకున్నా పెదవి దాటి ఒక్కమాట బయటికి వచ్చేది కాదు తండ్రి కంచుకంఠం గుర్తుకు వస్తే. తల్లి అతనికి వెన్నుండలూ, మున్నుండలూ చేసి పెడూ "నీకేంరా బంగారుకొండవి హేమాహేమీల్లాంటి మామయ్యలు. వీళ్ళో ఆఫీసర్ను చేస్తారు ఇక్కడెందుకూ. స్కూలా పాడా" అనేది. తండ్రి మంచిబట్టలైనా కొనేవాడు కాదు. వసులు ఖదరు చొక్కాలూ, కాకీ లాగులూ. అది చూచి మామపిల్లలూ, అత్తా నవ్వేవారు. వాళ్ళ నవ్వులు వాసుకి ప్రాణసంకటంగా వుండేవి.

"వీళ్ళనాన్నకంత ఆస్తి వుంది కదూ ఐనా ఇలా చవకరకం గుడ్డలు కుట్టిస్తాడేమిటి ?" అనేది అవిడ.

వాసు అన్నగారు మాత్రం తండ్రి నుంచి ఎలా రాబట్టాలో అన్ని చిట్కాలూ వుపయోగించి వసూలు చేసేవాడు. బట్టలకొట్లలో పద్దు రాసి తనక్కావలసి బట్టలు కొనుక్కునే వాడు. ఆ బాకీ ధనుంజయరావు నోరెత్తకుండా తీర్చేవాడు ధాన్యం మిల్లులో తనక్కావలసిన డబ్బు తెచ్చుకునేవాడు. చిత్రంగా తండ్రి అతన్ని ఏమనేవాడు కాదు. సీతమ్మ ఎప్పుడయినా వాసుకి డబ్బివ్వమని సిఫారసు చేస్తే అంతెత్తున ఎగిరేవాడు- పిల్లలు చెడిపోతారంటూ.

వాసు హైస్కూలు చదువు పూర్తి చేశాడు. ధనుంజయరావు పనిగట్టుకుని బట్టల కొట్టుకు తీసుకెళ్ళి. నీలం నిక్కరూ, చాల చొక్కా కొన్నాడు. వాసు ముఖం వాటిని చూడగానే ముడుచుకుపోయింది.

"బోడి స్కూలు ఫైనల్ ప్యాసయ్యావు లేవోయ్. ఇది చాల్లే" అన్నాడాయన. అంతే వాసు కిక్కురుమనలేదు.

వాసు ఏనాడూ 'నాకిది కావాలి' అని అడిగలేదు. మేనమామ పిల్లల్ని చూచి తన తీరని కోరికల్ని గుర్తు తెచ్చుకుని నిట్టూర్చేవాడంతే.

కొడుకు అసంతృప్తిని తల్లేకాదు తండ్రీ గుర్తించలేదు. ధనుంజయరావు కూతురి పెళ్ళి చేశాడు. కానీ వాళ్ళడిగిన కట్నం ఇచ్చే దగ్గర పేచీ పెట్టటంతో, వాళ్ళు మళ్ళీ ఆ అమ్మాయిని పుట్టింటికి పంపలేదు. దూరంగా వుండటం వల్లనో మరేమో అన్నతోనూ, అక్కతోనూ వాసుకి అంత చనువు ఏర్పడలేదు. అన్నగారు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసులో వుద్యోగం సంపాదించాడు. పెళ్ళికూడా అయిపోయింది. కాలేజీలో చేరే సమయానికి తండ్రి ఫీజు డబ్బు అందించకపోతే మేనమామ ఏమనుకున్నాడో


నూతన యవ్వనం పొందండి!
సంతాన వంతులు కండి!
చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి!



హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.
ప్రతి ఆదివారము భీమవరం పణ్యఖలాడ్జి నందు ఉ. 9. నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.
డా. డి. మార్కండేయులు ఆయుర్వేద బిషక్
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు
పాస్పురోడ్, గుడివాడ-521301. ఫోన్: 522 & 540

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర



75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద చేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు
విలాసము
PIN
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ - రాయపేట, మద్రాసు-14.
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్

తనే కట్టి పెంచాడు వాసుని తండ్రి విలాస పురుషుడు, అనేక వ్యసనాల మీద లెక్క పెట్టవచ్చని మేనమామ తరచూ భార్యతో చెప్తుండేవాడు తల్లిముఖతః ఏనాడూ తండ్రిని గురించి చెడ్డగా వినలేదు. ధనుంజయ రావు భార్యతో మాట్లాడేది తక్కువ అదైనా 'చెవిటిమాలోకమా నా ఖర్మ' లాంటి పదాలు ఉపయోగిస్తే. అవసరమైతే తప్ప మాట్లాడే వాడు కాదు ఆమెతో ఆయనకి మాట్లాడే అవసరం కలగలేదు కూడా అంతకంటే. యింకి ఆమెకెంత సేపూ ఇంట్లో పనేతప్ప భర్తధ్యాసే వున్నట్లు కనిపించేది కాదు. మరి అది ఆమె విరక్తిభావమో, అమాయకత్వమో వాసు తెలుసుకోలేకపోయాడు తలికంట నీరుగానీ, ముఖంలో బాధావీచికలుగానీ చూచి ఎరుగడు ఇద్దరు పాలేళ్ళు. గొడ్డు గోదా వచ్చిపోయే చుట్టాలూ లంకంత ఇంట్లోనే సరిపోయేదామెకి.

వాసు ఇంటర్ పరీక్షలు వ్రాసేనాటికి అతనికి కూడా సంబంధం కుదిర్చాడు ధనుంజయ రావు. ఇప్పుడే పెళ్ళేమిటి అని అనుకున్నా ఆ అయిష్టత తండ్రికెలా తెలియపర్చాలో అర్థం కాక, తల్లి అమాయకత్వానికి మొట్టమొదటి సారి కోపం తెచ్చుకున్నాడు

"ఆయన మాట కాదనటమే కాదు ప్రతికటమే. ఆయన నీకు తండ్రిరా" అని గుండెల మీద చెయ్యేసుకుని కళ్ళు పెద్దవి చేసి చెప్తున్న, తల్లిని చూస్తే వాసుకి నోట మాట రాలేదు.

"పిచ్చి పిచ్చి. వేషాలు వేస్తున్నాడా ఏం! నేనంటే ఏమనకుంటున్నాడో నాకు తెలియకుండా నా అనుమతి లేకుండా ఈ ఇంట్లోంచి ఈగకూడా బయటికి వెళ్ళటానికి లేదు" హూంకరించాడు తండ్రి పొన్నుకర్ర నేలకేసి బాదుతూ పరీక్షా ఫలితాలు వచ్చేసరికి పెళ్ళి అయిపోయింది. అప్పటికింకా పద్మ వ[illegible]రాలు కాలేదు. కోడలికి పుట్టింటి వాళ్ళిచ్చిన రెండెకరాల పొలమూ, అమ్మి డబ్బు తెచ్చే వరకూ తండ్రి ఎందుకంత పట్టుదలగా త్వరగా పెళ్ళి ఎందుకు చేశాడో అర్థం కాలేదు వాసుకి.

కాలేజీ ఫీజు కట్టడానికి తండ్రి ఎంతకూ ఇవ్వకపోతే తల్లి చేత అడిగించాడు భయపడుతూనే. గలగలా నవ్వాడాయన అంతలోనే "ఇంకేం చదువు? నాకింకా చెప్పించే ఓపిక లేదు. చదివి నేనేం చేస్తున్నాను కనుక. ఏ బట్టలకొట్లోనో పద్దులు రాసే వుద్యోగం చూస్తాను" అన్నాడు.

తండ్రి జవాబు విని వాసు నిశ్చేష్టుడయ్యాడు. ఉక్రోషంతో కళ్ళు తడికాయి కన్న తండ్రి పట్ల అసహ్యంతో క్రోధంతో శరీరం కంపించింది.

"ఇంకా అలా నిల్చున్నావేం? చదువుకోవాలని వుంటే వెళ్ళి నీ అత్తవార్ని అడుగు" పొన్నుకర్ర వూపుకుంటూ వెళ్ళిపోయాడు ఠీవిగా. తిరిగి చూసే తల్లి లేదు అక్కడ వాసుదేవరావు తల గిర్రున తిరిగింది. తండ్రినే సమర్థించే తల్లినెలా అర్థం చేసుకోవాలో తెలియక. తనంటే చిన్నచూపు చూసే మేనమామల దగ్గరకెళ్ళటానికి మనసొప్పక. తన మనస్తాపాన్ని ఎవరికెలా చెప్పుకుని వూరట పొందాలో తెలియక అత్తవారింట్లో అడుగు పెట్టాడే కానీ. తను చెప్పేవిని అర్థం చేసుకునేంత తెలివి పద్మకి. తన మనసు విప్పి చెప్పేంత చనువు ఆమె దగ్గర తనకీ లేవు ఆనాటికి పెళ్ళయ్యాక అదే రావటం. వాసు మనసులో మథనపడుతున్న విషయం గ్రహించి పద్మతండ్రి అనునయంగా అడిగాడు. పదహారు రోజుల పండగయినా వెళ్ళకుండా కట్నం క్రింద ఇచ్చిన భూమి అమ్ముకెళ్ళిపోయిన వాడే వియ్యంకుడి నైజాన్ని కనిపెట్టిన ఆయన వాసు ముఖంలో నైరాశ్యాన్నీ, ఆత్మాభిమానాన్నీ సమంగా గ్రహించాడు.

"నువ్వు ఈ వూళ్ళోనే కాలేజీలో చేరు వాసూ" అన్నాడు.

"నిజమా [illegible]!" అన్నంత ఆశ్చర్యంగానూ అనుమానంగానూ చూశాడతను. మామగారు మందహాసం చేస్తూ వాసు భుజం తట్టి

"చదువుకోవాలనే నీ పట్టుదల గ్రహించానయ్యా. నువ్వు నా మూడో కొడుకనుకుంటాను అన్నాడు. ఇన్నాళ్ళ నుంచి యిన్నేళ్ళ నుంచీ తను పొందలేనిదేమిటో, ఆ వ్యక్తిలో ఆ గొంతులో అనుభవమయి కళ్ళు చెమర్చాయి వాసుకి. అన్నమాట ప్రకారమే ఆ ఇంటి అల్లుడిగా కాక కొడుకుగానే చూశారు అత్తమామలు.

ఈ రోజు వాసుదేవరావు ఓ బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా మంచి హోదాలో వున్నాడంటే



## తెలుసు

మన మేనేజర్‌గారు కళ్ళు తిరిగి కింద పడ్డారు" హడావుడిగా వచ్చాడు రామారావు.


"పడతారని నాకు ముందే తెలుసు" అన్నాడు సుబ్బారావు.

"ఎలా తెలుసు?" అడిగాడు రామారావు.

"స్టెనో లల్లీ మినీస్కర్ట్‌తో వచ్చినప్పుడే అనుకున్నా" అన్నాడు రామారావు.

—'చిన్నమ్మాయి' (హైదరాబాద్)

రాజీనామా ఏ.వి.ఎమ్.





## మంది

పిచ్చికుక్క సురేష్ వెంట పడింది. రాజేష్, రమేష్‌ల దగ్గరకొచ్చాడు పరుగెత్తుకుంటూ.

"గాడిదలా పరిగెత్తుకొచ్చావ్. ఏమిటి కథ" అన్నారు వాళ్లు.

"హమ్మయ్య! ఇంక భయం లేదు. మందిలో కలిశాను" అన్నాడు రొప్పుతూ సురేష్.

—ఎస్.ఎన్.హెచ్. సాయి
(పెదనందిపాడు)

---

ఆ చలవ పద్మ తల్లిదండ్రులది. అప్పుడప్పుడు తల్లిని చూడటానికి వెళ్ళి రెండురోజు లుండి వచ్చేవాడు. వాసు తండ్రియైన కొన్నాళ్ళకి సీతమ్మ వీపుమీద లేచిన గాచపుండుతో మంచం పట్టి త్వరలోనే కన్నుమూసింది. ఆమెపోవటం ధనుంజయరావు స్థితిగతులు బయటపడటం ఒకేసారి జరిగాయి. ఆస్తి అప్పులకు చాలదని అర్థమైంది అందరికీ. పెద్దకొడుకు చాకచక్యంగా తప్పుకున్నాడు.

"నాకోసం చేశావా నాకు చెప్పి చేశావా" అని అడిగిన పెద్దకొడుక్కి ధనుంజయరావు జవాబివ్వలేకపోయాడు. ఇల్లూ, భూమీ అప్పులవాళ్ళ పాలయ్యాయి. ధనుంజయరావు మాతం ఆ వూరుని ఆ వూళ్ళో తన కత్యంత ప్రియమైన పంకజాన్ని వదలలేకపోయాడు. అలాగే అతన్ని ఆత్మీయంగా ఆప్యాయంగా అంటిపెట్టుకున్న సుఖవ్యాధులూ ఆయన్ని వదిలి వెళ్ళలేకపోయాయి. పంకజం ఆయనకి తన యింట్లో చోటిచ్చింది.

అంపా దడపా డబ్బు కావాలని చిన్న కొడుక్కి కబురు పంపి తెప్పించుకుంటూ రోజులు గడిపేస్తున్నాడాయన. "ఎంతైనా తండ్రికదా!" అన్న భావమే తండ్రి కోరిన పందలు యిప్పిస్తున్నది వాసుచేత. పెదకొడుకు దయదల్చి పంపే కొద్దిపాటిమొత్తమూ ఆయన సిగరెట్ల ఖర్చుకు్కూడా చాలదు.

పద్మకి అయిష్టంగా వున్నా భర్త తండ్రికి డబ్బుపంపేవిషయంలో పెద్దగా కలిగించుకునేది కాదు. "పిల్లలున్నారు జాగ్రత్త అవసరం మనకు" అంతవరకేవుండేవి ఆమె మాటలు. వాసు కర్థమయ్యేది ఆమె భావమేమిటో. కాని తండ్రి అక్కడ ఏం యిబ్బందులు పడుతున్నాడో ననిపించేది.

కాలక్రమాన ముగ్గురు బిడ్డల తండ్రి అయ్యాడు వాసుదేవరావు.

ఖర్చులు పెరిగాయి. తండ్రి అడిగినప్పుడల్లా డబ్బివ్వలేకపోతున్నాడతను. అందుకే యీ నిందలూ....నిష్ఠూరాలూ.

"పిల్లలెలా వున్నారు? నీ సాధక బాధకాలేమిటి?" అని ఏరోజూ ఆయన అడగలేదు. నాల్గు వందలు కావాలి. అయిదువందలు సర్దు. మూడొందలు పంపు" అని తప్ప. వచ్చిన ప్పుడు పిల్లల్ని నవ్వుతూ పలకరిస్తే. దానికే వాసు బ్రహ్మానందపడిపోయేవాడు. ఆయన దగ్గర ఆ మాత్రం అభిమానమైనా తనుపొందిన గుర్తులేదు. లోకంలో చాలామంది తండ్రుల్ని చూశాడూ, చూస్తున్నాడూ. కాని యిలాంటి తండ్రికి కొడుకవ్వటం తన దురదృష్టమా!....

తనకీ పిల్లలున్నారు. వాళ్ళపట్ల బాధ్యత లున్నాయి. వాళ్ళకి ప్రేమాభిమానాల్ని పంచాలి. క్రమశిక్షణ నేర్పించాలి. తప్పులు చేస్తే దండించాలి. పొరపాట్లు చేస్తే సరిదిద్దాలి. వీలయినంతవరకూ వాళ్ళ కోరికల్ని తీర్చాలి. వాళ్ళ పసిమనసుల్ని బాధించకూడదు, విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకుల్ని చెయ్యాలి... యింకా వాళ్ళపట్ల ఎన్నో.." వాసు ఆలోచనలనుంచి తేరుకుని లేచాడు.

* * *

"నాన్నగారికి, నమస్కరించి వ్రాయునది. మీ ఉత్తరం అందింది. పిల్లలకు కాన్వెంట్లు తెరిచారు. అందుచేత డబ్బుపంపలేకపోయాను. మీరు ఒంటరిగా అక్కడెందుకు? యిక్కడికే వచ్చేయండి. వైద్యంచేయిస్తాను. మీకొడుకుగా మీపట్ల నా బాధ్యత నెరవేర్చుకుంటాను. నాకున్నంతలో మీకు లోటుచేయను. పిల్లలు పెద్దవాళ్ళవుతున్నారు. వాళ్ళపట్ల నా బాధ్యతలూ పెరుగుతున్నాయి. కన్నందుకు వాళ్ళను తీర్చిదిద్ది ప్రయోజకుల్ని చెయ్యటం నా ధర్మంకదూ వాళ్ళకు తండ్రిగా. వాళ్ళకోసం కొన్ని కొన్ని వదులుకోవలసివచ్చినా బాధపడను నాన్నగారూ అర్థంచేసుకుంటారు అనుకుంటాను. నేనెంత ఆఫీసరునైనా యిటు నా సంసారాన్నీ, అటు మిమ్మల్నీ రెండు కాపురాలు అంటే కష్టం. కాబట్టి యిక్కడకు వచ్చేయండి ఉత్తరం అందినవెంటనే, మీ ఆరోగ్యం ఎలావుందో తెలియపరుస్తే నేనేవచ్చి తీసుకెళ్తాను —వాసు"

ఉత్తరం అందుకున్న ధనుంజయరావు ఎందుకో ఎవరో ఛెళ్ళు, ఛెళ్ళున కొట్టినట్లు, ముఖం పాలిపోగా శక్తి వుడిగిపోయినట్లుండిపోయాడు. గూట్లోనుంచి పిచ్చుకలు రెక్కలొచ్చిన సంతోషంతో రివ్వున ఎగిరిపోయాయి ఆయన తలమీదుగా. మరోపక్క కొత్తగూడు నిర్మించే సన్నాహంలో వున్నాయి పెద్దవి. ✱

---

జనంకోసం — ఏ.వి.ఎమ్.

